batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

12 ఏప్రిల్ 2026
ఆదివారం

## జకోరా, చందూర్, చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తుదిదశకు

ఖరీఫ్‌కు ముందే నీటి సరఫరా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02







# హిందూ సమాజాన్ని జాగృతం చేయడానికి ఆర్ఎస్ఎస్ ఏర్పాటు

మోహన్ భగవత్

బోధన్, బతుకమ్మ :భవిష్యత్లో హిందూ సమాజం జాగృతం కాకపోతే బానిసత్వం తప్పదని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ బలిరాం పంత్ హెడ్గేవార్ భావించారని, దీంతో హిందువుల్లో చైతన్యం కోసం ఆర్ఎస్ఎస్ను స్థాపించారని మోహన్ భగవత్ తెలిపారు. కందకుర్తి లో శ్రీ కేశవ స్ఫూర్తి మందిర్ ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోహన్ భగవత్ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని ఆదర్శంగా మార్చడానికి హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ ను ఏర్పాటు చేశారన్నారు.

02

నేడు ఆయన చూపిన మార్గంలో ఎంతోమంది నడుస్తున్నారని చెప్పారు. హెడ్గేవర్కు కందకుర్తి నుంచి సేవా భావం, దేశ భక్తి వచ్చాయన్నారు. కందకుర్తిలోని మట్టిలో సైతం హెడ్గేవార్ స్ఫూర్తి ఉందన్నారు. నేడు ఆయన చూపిన మార్గంలో స్ఫూర్తి మందిరం ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్లో ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగాలని సూచించారు. గరుడ్మంతుడు స్వర్గానికి వెళ్లి అమృతం తెచ్చి తన తల్లిని బానిసత్వం నుంచి విముక్తి చేశారని మోహన్ భగవత్ తెలిపారు. అనంతరం ఆ అమృతాన్ని తిరిగి తీసుకెళ్లి ఇంద్రుడికి ఇచ్చారని చెప్పారు. తన కోసం అమృతం తేలేదని, తల్లిని బానిసత్వం నుంచి విడిపించాడనికి తెచ్చాడని చెప్పారు. హెడ్గేవార్ సైతం తల్లి భారతమాతను దాస్య శృంఖాలల నుంచి విడిపించడానికి ఆర్ఎస్ఎస్ను ఏర్పాటు చేశారన్నారు. బ్రిటిష్ వాళ్లకంటే ముందు ఎంతో మందిని విదేశీయులు భారత్ను పాలించారన్నారు. హిందువులు ఏకంగా లేకపోవడంతోనే ఇది జరిగిందన్నారు.

### పటిష్టమైన పోలీసు భద్రత

మోహన్ భగవత్ పర్యటన సందర్భంగా పోలీస్శాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. కేంద్ర పారా మిలటరీ, రాష్ట్రస్థాయి బలగాలు, 6 క్యూఆర్టీ బృందాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీపీ సాయిచైతన్య ఏర్పాట్లను దగ్గరుంచి పర్యవేక్షించారు. ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సుదర్శన్రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్రెడ్డి, వెంకట రమణారెడ్డి, రామారావు పటేల్, కందకుర్తి సర్పంచ్ గియాజుద్దీన్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం స్మృతి వనం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన అందరిని సన్మానించారు. సహకరించిన దాతలు, నిర్మాణంలో సాయం చేసిన వారు, స్థపతి, డిజైన్ చేసిన వారు, నిర్మాణ పనులు చేపట్టిన మేస్త్రీలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సన్మానించారు.

## అంబులెన్స్‌ను ఢీకొట్టిన టూరిస్ట్ బస్. .



02



అంబులెన్స్ డ్రైవర్‌తో పాటు పేషేంట్ మృతి..

జాతీయరహదారిపై రామేశ్వర్ పల్లి వద్ద ఘటన

## బీసీలను పదే పదే మోసం చేస్తోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్

మహాత్మా పూలే విగ్రహ ఏర్పాటులో ఎందుకింత నిర్లక్ష్యం?

బీసీలను అవమానిస్తూ, చులకన చేస్తే తగిన మూల్యం తప్పదు

ప్రభుత్వాన్ని హెచ్చరించిన జాగృతి బీసీ నేతలు

02



## బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి అరెస్ట్

### బహిరంగ చర్చకు వాడి పెద్దమ్మగుడికి వచ్చిన బిజెపి నాయకులు



నిజామాబాద్, బతుకమ్మ:నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గతంలో అకాల వర్షాల కారణంగా వందల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత పరిహారం ఇచ్చింది, దానికి ఆదారాలతో సహ బహిరంగ చర్చకు రావాలన్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ధర్పల్లి మండలం వాడి గ్రామంలో బహిరంగ చర్చకు రావాలని ఇటీవల బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారీ, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి సవాల్ విసిరారు. ప్రభుత్వం రైతులకు పరిహారం ఇచ్చి అదుకుందని ఎమ్మెల్యే కౌంటర్ ఇవ్వడంతో శనివారం వాడి పెద్దమ్మగుడి వద్దకు చర్చకు రావాలని సవాల్ విసిరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రూరల్ నియోజకవర్గంలో పోలిసులు బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ సైతం కారును పక్కన పెట్టి బైక్ పై వాడికి చెరుకున్నారు. అక్కడ దినేష్ మీడియాతో మాట్లాడుతూ... రైతుల కష్టాలను రాజకీయ లబ్ధికోసం వాడుకోవడం కాంగ్రెస్ పార్టికి వెన్నతో పెట్టిన విద్యా అన్నారు. ప్రభుత్వం గతంలోనే రైతులకు పరిహారం ఇస్తే ఆదారాలు ఎవని అడుగడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పాలనకు ప్రజలు త్వరలో ముగింపు పలుకుతారని అన్నారు. రైతులకు న్యాయం కోసం బిజెపి పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారీని పోలీసులు అరెస్టు చేసి మోపాల్ పోలిస్ స్టేషన్ కు తరలించారు.

## ఎటిఎం మెషిన్ ఎత్తుకెళ్లిన ఆగంతకులు



ఎల్లారెడ్డిపేట, బతుకమ్మ:ఏటీఎం చోరీకియత్నించారు అగంతకులు సాధ్యం కాకపోవడంతో ఎకంగా ఎటిఎం మెషిన్‌ని చోరీ చేశారు. ఈసంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో జరిగింది. శుక్రవారం రాత్రిజరిగిన ఈ ఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో ఎస్ బి ఐ ఏటీఎం లో శుక్రవారం రాత్రి దొంగలు చోరీకి యత్నించారు. అయితేఎటిఎం తెరువడం సాధ్యం కాకపోవడంతో ఎటిఎం మెషిన్ ని పెకిలించి తీసుకుపోయారు.పకడ్బందిగా పథకం ప్రకారం ఏటీఎం ల చోరీలకు పాల్పడే ముఠా ఈ ఘటనకు పాల్పడి ఉంటుందనిపోలీసులు అనుమానిస్తున్నారు.

02